# జనవరి - 2014
# రాశిఫలాలు
# <u>తుల</u>

**మొదటి వారం :** చాకచక్యంగా వ్యవహరించి వ్యవహారాలు పూర్తి చేస్తారు. చిరకాల మిత్రులను కలుసుకుని కష్టసుఖాలు విచారిస్తారు. సంఘంలో విశేష ఆదరణ పొందుతారు. ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. అనుకున్నవి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి. విందు,వినోదాలలో పాల్గొంటారు. వాహన యోగం పొందుతారు. నిత్యం కనకధారాస్తోత్రం పఠించండి. నాగసింధూరం ధరించండి.

**రెండవ వారం :** మీలో మొండితనం, పట్టుదల అధికమవుతాయి. వాక్చాతుర్యాన్ని ప్రదర్శించగలిగితే నూతన అవకాశాలు లభిస్తాయి. పొదుపుపైన దృష్టిని సారించగలుగుతారు. ఉష్ణ సంబంధిత ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తుంది. మీపై ప్రచారంలో ఉన్న అపవాదులను రూపుమాపుకునే ప్రయత్నాలకు గాను శ్రీకారం చుడతారు. ప్రతివిషయాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తారు. మీ నడవడికి సూటిగా ఉంటుంది. జీవితభాగస్వామి అభిప్రాయాలకు ఎక్కువగా ప్రాముఖ్యతనిస్తారు. వ్రాత పూర్వక ఒప్పందాలు ఆశించిన రీతిలో ఉండవు. ప్రయాణాలు, చర్చలు అలసటకు గురి చేస్తాయి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయగలుగుతారు. ఇంటాబయటా అనుకూలమైన వాతావరణం నెలకొంటుంది. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంతకాలం పడిన శ్రమకు కొంత ఫలితం దక్కుతుంది. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. గృహం కొనుగోలు అంశాలు సానుకూల పడతాయి. ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి. రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. నైతిక బాధ్యతలు విస్మరించారని మీపై దుష్ప్రచారం జరుగుతుంది. వారాంతంలో చట్టపరమైన చిక్కులు ఏర్పడతాయి.

**నాలుగవ వారం :** ఈవారం లీజులు, సబ్ లీజులు ప్రభుత్వ సంబంధమైన పనులు ప్రయాసమీద సానుకూల పడతాయి. దూరప్రాంత ప్రయాణాలకు, సరికొత్త నిర్ణయాల అమలుకు సరియైనసమయం కాదు. మిత్రులెవరో! శత్రువులెవరో! సరిగ్గా అంచనాలు వేయలేకపోతారు. వ్యక్తిగత చర్చలు జరిగేచోట కొత్తవారికి ప్రవేశం కల్పించకండి. ఇందువలన కొన్ని రహస్యాలు బహిర్గతమయ్యేసూచనలున్నాయి. చిన్నపాటి వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. నిత్యం రుద్రకవచం పఠించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఫిబ్రవరి - 2014

# రాశిఫలాలు

## తుల

**మొదటి వారం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఋణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. జీవిత భాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలు చేపడతారు. బంధువుల ద్వారా అందిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. గృహం, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. మిత్రులు,సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. ఒక మంచి అవకాశం వెతుక్కుంటూ వస్తుంది. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. విద్యా సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. నిత్యం మహాలక్ష్మీదేవిని ఆరావళి కుంకుమతో పూజించండి.

**రెండవ వారం :** ప్రముఖులతో ముఖ్యమైన విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. ఈ క్రమంలో రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. దైనందిన జీవితంలో మార్పులు అనివార్యం అవుతాయి. మధ్య వర్తులు, రాయబారాలు, పంచాయితీలు కోర్టు తీర్పులు వంటి వ్యవహారాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతారు. ఒక నూతన వ్యక్తి పరిచయం వలన మీలో సరికొత్త ఆలోచనలు చోటు చేసుకుంటాయి. విచక్షణ లేని వారి వలన టీకప్పులో తుఫాన్ లాంటి సమస్యలు చెలరేగుతాయి. సంతానం విద్యపట్ల శ్రద్ధను చూపుతారు. అధికంగా శ్రమిస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా అనుకూల స్థితి గోచరిస్తోంది.

**మూడవ వారం :** కీలక వ్యవహారాలలో నిదానం అవసరం. కుటుంబ ఆరోగ్య సమస్యలు కాస్త చికాకు కలిగిస్తాయి. తెల్లజిల్లేడు వినాయకుని ప్రతిరోజు సిద్ధ గంధంతో పూజించడం చెప్పదగినది. ఋణాలు కొంత మేర తీర్చగలుగుతారు. గృహం వాహనాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. సంగీత, సాహిత్యాలపై దృష్టి సారిస్తారు. ప్రభుత్వ సంస్థల నుండి ఉత్తర్వులు ఆలస్యముగా అందుతాయి. బ్యాంక్‌లకు సంబంధించిన లావాదేవీలలో ఫైనాన్స్‌లకు సంబంధించిన లావాదేవీలలో జాగ్రత్త అవసరం. సాంకేతిక లోపాలు రావచ్చు జాగ్రత్త వహించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్యం వాహనాల విషయంలో మెలకువ అవసరం.మీ నైపుణ్యమునకు. తెలివితేటలకు గాను, సమాజములో మంచి గౌరవ-ప్రతిష్టలు లభిస్తాయి. " సమావేశములకు , చర్చలకు అధ్యక్షత వహించమని ఆహ్వానిస్తారు. వ్యాపార రహస్యములను బయటికి వెల్లడి చేసే వ్యక్తుల విషయములో తగు జాగ్రత్తను వహించుట మంచిది. వాహనాలు నడిపే టప్పుడు జాగ్రత్త అవసరం. పాస్‌పోర్ట్, వీసాలకు సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి.

# మార్చి - 2014
# రాశిఫలాలు
# <u>తుల</u>

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. వివాదాలకు దూరంగా వుండడం మంచిది. బంధువర్గం నుండి శుభవార్తలు వింటారు. సంఘసేవా కార్యక్రమాలపై అసక్తి చూపుతారు. వృత్తి వ్యాపారాలలో మార్పులు వుంటాయి. షేర్లు, భూముల కొనుగోలులో నిదానం అవసరం. రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. నూతన వస్తు, వస్త్ర,వాహన కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. ప్రింటింగ్, స్టేషనరీకి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు లాభిస్తాయి.  విదేశీ ఎగుమతులకు, దిగుమతులకు సంబంధించిన వ్యాపార లావాదేవీలు విజయవంతంగా కొనసాగిస్తారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి.  కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. రుణాలు తీరుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. చర్చా గోష్టులలో చురుకుగా పాల్గొంటారు. నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలలో నిపుణుల సలహాను అనుసరించండి. కుటుంబ పురోగతి బాగుంటుంది. సంతాన విద్య విషయంలో జాగ్రత్త అవసరం. నిత్యం నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** శుభకార్య ప్రసంగాలు చోటు చేసుకుంటాయి. లౌక్యం లోపిస్తుంది. వెన్నునొప్పి బాధిస్తుంది. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతారు. అర్థంలేని దీర్ఘాలోచనలు సాగిస్తారు. తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచిందన్న విధంగా ఓ సంఘటన చోటు చేసుకుంటుంది. సంస్థాపరంగా తీసుకునే నిర్ణయాలకు మీరు బాధ్యత వహించవలసి వస్తుంది. కార్యాలయాలలో వ్యాపార కేంద్రాలలో కర్త, కర్మ,క్రియ అన్నీ మీరే అవుతారు.  ఫలితాలను మాత్రం పూర్తి స్థాయిలో అందుకోలేరు. అంతర్లీనమైన వేదాంత ధోరణిని కనబరుస్తారు. అనవసర విషయాలే ఈ వారం ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.

**నాలుగవ వారం :**  ఈ వారం మీకు ఎంతమాత్రం సంబంధంలేని విషయాలకు గాను బాధ్యత వహించవలసి వస్తుంది. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబంలో చిన్నపాటి విభేదాలు చోటు చేసుకుంటాయి. ఇవి చిలికి చిలికి గాలివాన కాకుండా జాగ్రత్త వహించండి. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. అధిక ధనవ్యయాన్ని నిలువరించడంలో వైఫల్యం చెందుతారు. తింటే ఆయాసం, తినకపోతే నీరసం అన్న చందంగా ఆరోగ్యం ఒడిదుడుకులుగా ఉంటుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు వహించాలి. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించడం చెప్పదగినది.

# ఏప్రిల్ - 2014
# రాశిఫలాలు
# తుల

**మొదటి వారం :** ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగానే ఉంటుంది. మీ ప్రమేయంలేకుండానే కుటుంబంలో లేక వ్యాపార కేంద్రంలో అతికీలకమైన నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వివాదాలను పరిష్కరించుకోవడానికి రాజీ యత్నాలను ప్రారంభిస్తారు. ఏ పని ముందు చేయాలో! ఏపని వెనుక చేయాలో! తెలియక తికమక పడతారు. వారాంతం నుండి పనులలో వేగం కనబడుతుంది. రాజుకన్నా మొండివాడు బలవంతుడన్న సామెతను రూఢీ చేసే విధంగా మీ ప్రవర్తన ఉంటుంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** విలువైన వస్తువులు, వస్త్రాలు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. పరిశోధనా రంగంలోని వారికి, సాంకేతిక రంగంలోని వారికి అనుకూలం. నూతన వ్యక్తులతో పరిచయం నూతన మిత్రత్వానికి దారి తీస్తుంది. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు చేసుకుంటారు. అనుకున్న విధంగా పనులు సకాలంలో పూర్తి చేస్తారు. హోదాలు లభిస్తాయి. ఇంక్రిమెంట్లు రాగలవు. విదేశీ పర్యటనల సూచన. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. దూరపు బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు. వ్యాపారంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిపోతుంది. చీటికి మాటికీ ఇతరుల నుండి సలహాలు తీసు కుంటారు.

**మూడవ వారం :** ఆరోగ్య సమస్యలు తీరతాయి. పట్టుదలతో కొన్ని వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఒక సమాచారం విశేషంగా ఆకట్టుకుంటుంది. చిన్ననాటి మిత్రుల నుండి ఆర్థిక సహాయం అందుకుంటారు. గృహోపకరణాలను కొనుగోలు చేస్తారు. కుటుంబ పురోగతి బాగుంటుంది. వృత్తి, వ్యాపారాలలో కొన్ని నూతన మార్పులు చేసి తద్వారా లాభపడతారు. వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. లిటిగేషన్ వ్యవహారాలలో ఏర్పడిన వివాదాలు సద్దుమణిగే సూచనలున్నాయి. వినూత్న రీతిలో రాజీ యత్నాలను మీ ప్రత్యర్థి వర్గం ఈ వారం మీతో సాగిస్తారు. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగినది.

**నాలుగవ వారం :** చిన్న చిన్న విషయాలకు కూడా ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటారు. నలుగురిలోనూ ప్రత్యేకతను కలిగి ఉండాలన్న మీ ఆలోచనలు ఈ వారం సఫలమయ్యేసూచనలున్నాయి. నిష్కారణమైన వేధింపులతో మిమ్ములను ఇరుకున పెట్టేవారు భంగపడతారు. క్షణం కూడా కాలాన్ని వృథా చేయరు. ముందస్తు ప్రణాళికలను రూపొందించుకున్న కారణంగా లాభపడతారు. ఓర్పు కలిగి ఉండటం చెప్పదగి నది. విదేశాలలోని మీ సన్నిహిత వర్గం యొక్క సహాయ సహకారాలు లభిస్తాయి. కాలం అనుకూలంగా నడుస్తున్నట్లుభావిస్తారు. మీరు చేయబోయే పనులను చివరి క్షణం వరకూ వెల్లడించకండి.

# మే - 2014

# రాశిఫలాలు

# <u>తుల</u>

**మొదటి వారం :** ఈవారం ఋణాలు కొంతవరకు తీరతాయి. ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. వృత్తి, వ్యాపారాలలో మెలకువ అవసరం. నూతన వస్తు, వస్త్ర లాభాలు పొందుతారు. పనిభారం తాలూకూ వత్తిడి వలన మరుపు అధికమవుతుంది. వివాహాది శుభకార్యాలను నిర్విఘ్నంగా పూర్తి చేయగలుగుతారు. సంతానం యొక్క అభీష్టం మేరకు మీ నిర్ణయాలలో కొన్ని మార్పులను చేస్తారు. చాలా వరకు లౌక్యంగా వ్యవహరిస్తారు. విస్తృతమైన చర్చలను జరుపుతారు. మీ మనోభావాలతో ఏకీభవించేవారే ఎక్కువగా ఉంటారు.

**రెండవ వారం :** కుటుంబ సమస్యలు తీరిఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ఎగుమతి-దిగుమతి వ్యాపారాలలో జాగ్రత్త అవసరం. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో కొన్ని మెలకువలు వహించడం, వైద్యుల సలహాలను పాటించడం చెప్పదగినది. విలువైన వస్తువులు, గృహాలంకరణ సంబంధిత వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రముఖులను కలుసుకొని కొన్ని వ్యవహారాలలో లాభపడతారు. విదేశీ సంబంధిత విషయ వ్యవహారాలలో సాంకేతిక లోపాలు రాకుండా జాగ్రత్త వహించండి. బహుమతులను ఇవ్వడం లేక స్వీకరించడం జరుగుతుంది.

**మూడవ వారం :** గతంలో ఆగిపోయిన పనులను పునఃప్రారంభిస్తారు. ఆధ్యాత్మిక ప్రసంగాలను శ్రద్ధగా వింటారు. దీర్ఘకాలిక సమస్యలకు గాను కొన్ని పరిష్కారమార్గాలు లభిస్తాయి. ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. విద్యా సంబంధమైన, వ్యక్తిగత సంబంధమైన ఋణాలు లభిస్తాయి. సామాజిక సేవా దృక్పథంతో మీ పరపతిని ఉపయోగించి ఒకరికి ఉపాధిని కల్పిస్తారు. చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి. నూతన బాంధవ్యాలు ఏర్పడతాయి. మీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. అర్థంలేని నిందలు ప్రచారంలోనే ఉంటాయి.

**నాలుగవ వారం :** అనుకున్న పనులు సాఫీగా కాగలవు. సోదరులను, మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. శత్రువులు, సైతం మిత్రులుగా మారుతారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఋణాలు తీరతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. బంధువులను కలుసుకొని కీలక సమాచారం అందుకుంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు. షేర్లు, భూములు క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. జీవిత భాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలు చేపడతారు. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్చించడం చెప్పదగినది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# జూన్ - 2014
# రాశిఫలాలు
## <u>తుల</u>

**మొదటి వారం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ప్రతిపనిలోనూ విజయం సాధిస్తారు. మాటలచాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు.కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు. చర్చాగోష్టులలో చురుకుగా పాల్గొంటారు. సోదరులు, మిత్రులనుండి శుభవార్తలు అందు కుంటారు. గృహం, వాహనాల కొనుగోలు ఫలిస్తాయి. క్రయవిక్రయాలలో లాభిస్తాయి. చిన్నపాటి సమస్యలకు కూడా ఎక్కువగా భావోద్వేగాన్ని కలిగి ఉంటారు. ఉన్నత ఉద్యోగ యత్నాలకు గాను ముఖ్యుల పరపతిని ఉపయోగించుకుంటారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించడం చెప్పదగినది.

**రెండవ వారం :** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు కోపతాపాలకు దూరంగా వుండడం మంచిది. కుటుంబ సభ్యుల సహాయం అందుకుంటారు. చిన్ననాటి మిత్రులను కలిసి పాతజ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. దైవ దర్శనాలు చేసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. విదేశీ సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. వెండిబంగారాలను కొనుగోలు చేస్తారు. ఇంతకాలం మీరు శత్రువులుగా భావిస్తున్న ఒక వర్గం నిజమైన శత్రువులు కారని మీది కేవలం భ్రాంతేనని తెలుసుకుంటారు.

**మూడవ వారం :** అలంకరణపట్ల శ్రద్ధను చూపుతారు. మీరు అనుసరించే నూతన ప్రణాళికలు కలిసి వస్తాయి. ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ సర్దుబాట్లను చేయగలుగుతారు. తరతమ భేదం లేకుండా అందరినీ కలుపుకుని లాభపడతారు. నిష్కారణమైన తగాదాలకు మాత్రం తెరపడదు. ఆత్మసాక్షికి విరుద్ధంగా ఏపనీ చేయరు. మిమ్మల్ని ప్రలోభ పెట్టి పనులను చేయించుకోవడం ఎంతకష్టంతో కూడుకున్న పనో ఎదుటివారు గ్రహించగలుగుతారు. సంతానాన్ని క్రమశిక్షణాయుతమైన మార్గంలో నడిపించడానికి గాను చర్యలను తీసుకుంటారు. విధి నిర్వహణలో సంతృప్తికరమైన ఫలితాలను సాధిస్తారు.

**నాలుగవ వారం :** సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. మధ్యవర్తిద్వారా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులను సానుకూల పరచుకోగలుగుతారు. సాంకేతిక రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. మీలోని ఏకాగ్రత లోపిస్తున్నట్లుగా భావిస్తారు. ఖర్చులు మీ ఊహలను మించి ఉంటాయి. సహోదర వర్గంతో స్వల్పమైన స్పర్ధలు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యం నలతగా ఉంటుంది. చేతివృత్తి పనివారికి కళాకారులకు సాహితీ వేత్తలకు ఊరటను కలిగించే పరిణామాలు చోటు చేసుకుంటాయి.

# జూలై - 2014
# రాశిఫలాలు
# తుల

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పండితులు, ప్రము ఖులను కలుసుకుంటారు. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు తీరతాయి. దూరపు బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. సంతృప్తిని వ్యక్తం చేస్తారు. మీరంటే ఇష్టంలేని వారు మిమ్మల్ని నిందారోపణలకు గురి చేసినా కాలహరణానికి కారణమయ్యే ఇటువంటి వ్యవహారాలను లెక్కపెట్టరు. సంఘసేవాకార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు. ఉచిత సలహాలు ఇవ్వడం మంచిది కాదు.

**రెండవ వారం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్య విషయాలలో మెలకువ అవసరం. ఎరుపు రంగు వత్తులతో ఇష్టదేవతా సన్నిధిలో దీపారాధన చేయండి. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. గృహం వాహనాలు కొనుగోలు యత్నాలను సాగిస్తారు.. సన్నిహితుల నుండి శుభలేఖలను అందుకుంటారు. ఒక శుభవార్త ఆశ్చర్య పరుస్తుంది. ప్రత్యేక కారణాలు లేనప్పటికీ మానసిక ప్రశాంతత కరువవుతుంది. ముఖ్య స్థానంలోని ఒకరితో సాన్నిహిత్యం మరింతగా పెంపొందుతుంది. ఉపయుక్తంగా పరిణమిస్తుంది. ఉత్తరప్రత్యుత్తరాలను సాగిస్తారు.

**మూడవ వారం :** ఈ వారం ప్రభుత్వ సంబంధితమైన పనులు నిదానంగా సాగుతాయి. స్వల్పమైన ఒడిదుడుకులను ఈ వారం ఎదుర్కొన వలసి వచ్చినప్పటికీ ప్రయోజనాలను పరిరక్షించుకోగలుగుతారు. స్వల్ప ధనలాభ సూచన. ఆలోచనలు సవ్యమైన దారిలో సాగవు. ఎదుటివారు చెప్పేదానిని ఆసక్తిగా వింటారు. ఎక్కువగా ఊహా లోకాలలో విహరిస్తారు. మీపరిధులను పరిగణలోనికి తీసుకొనకుండా ఎదుటివారికి వాగ్దానాలను చేస్తారు.నిత్యం గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** క్షణం తీరికలేకుండా కాలం గడుపుతారు. శుభకార్యాలను నిర్వహించడానికి గాను కావలసిన వనరులను సమకూర్చుకోవడంలో తలమునకలై ఉంటారు. సందర్భోచితమైన నిర్ణయాలను తీసుకుని లాభపడతారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన మార్పులేవీ చోటు చేసుకోవు. ఊహించని ఒడిదుడుకులు ఓ సందర్భంలో ఏర్పడినప్పటికీ పరపతిని ఉపయోగించి కష్టనష్టాల నుంచి బయటపడగలుగుతారు. మీ నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. ఎదుటి వారి విషయంలో జోక్యం చేసుకోవడం ఎంతమాత్రం మంచిది కాదు. మిత్రులకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

# ఆగస్టు - 2014
# రాశిఫలాలు
## తుల

**మొదటి వారం :** ఈ వారం ఈ రాశి వారికి అనుకూల కాలంగా చెప్పవచ్చు. ఆర్థిక లావాదేవీలు లాభ సాటిగాసాగుతాయి.ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. చాకచక్యంగా వ్యవహరించి ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు తీరుతాయి. వృత్తి వ్యాపారాలలో మార్పులు చేసి తద్వారా లాభపడతారు.కోర్టు సంబంధిత వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తి రీత్యా ఉన్నతాధి కారులను కలుసుకోవడానికి పలుమార్లు తిరగడం వల్ల అలసటకు గురవుతారు. కృషి పట్టుదల ఎక్కువగా కలిగి ఉంటారు. నిత్యం అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తుల నుంచి దీపారాధన చేయండి.

**రెండవ వారం :** కుటుంబ సమస్యలు ఎదురై చిరాకు కలిగిస్తాయి. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.ప్రముఖులను కలుసుకుంటారు. మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తులకు దూరంగా ఉండడం మంచిది. మూర్ఖులతో వాదించడం వృధా కనుక. మీబాధ్యతల నిర్వహణ, వ్యాపార వ్యవహారాలు,సంతానం విద్యావిషయాల కొరకు దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. నిత్యం గణపతి అష్టోత్తరం పఠించండి మంచి జరుగుతుంది.

**మూడవ వారం :** ఉపయుక్తంలేని అంశాల పట్ల ఎంతమాత్రం శ్రద్ధ చూపరు. మీ కార్యక్రమాలను విజయ పథంలో నడిపించడానికి కావలసిన హిత, సన్నిహిత సహచర వర్గం అందుబాటులో ఉంటారు. వెన్ను పోటురాజకీయాలు వెగటు పుట్టిస్తాయి. నరదృష్టి అధికంగా ఉంటుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. కాగల కార్యం గంధర్వులే తీర్చారన్న విధంగా ఓ పని ఆకస్మికంగా సానుకూల పడుతుంది. అదృష్టాని నమ్ముకుని చేతులు కట్టుకుని కూర్చోకుండా కృషి చేస్తారు. పలురంగాల పట్ల మీకున్న అనుభవం ఉపకరిస్తుంది. సాంప్రదాయాలకు విలువనిస్తారు. సనాతన విద్యలపట్ల మక్కువ చూపుతారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** వినోద కార్యక్రమాలకు గాను ప్రాధాన్యతనిస్తారు. ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో చిక్కులు ఏర్పడతాయి. ఋణాలు ఇవ్వడం,తీసుకోవడం రెండూ కలిసి రావు. అంతరంగిక వర్గంలోనికి కొత్త వారికి చోటు కల్పిస్తారు. అయోమయ స్థితిలో ఉన్న వ్యవహారాలను ఓ కొలిక్కి తీసుకురావడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు, చర్చలు మొదలైన పనిభారపు తాలూకా వత్తిడి వలన అలసటకు లోనవుతారు. మీ సూచనలను పరిగణలోనికి తీసుకుని కొందరు వ్యక్తులు లాభపడతారు. సంఘగౌరవం పెంపొందుతుంది. నిత్యం ఇష్టదైవం సన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
## తుల

**మొదటి వారం :** సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. మీ సంస్థలో మీకు తెలియకుండా  జరిగే రహస్య  కార్యకలాపాలు మీ దృష్టికి వస్తాయి. స్థిరాస్థుల వ్యవహారాల గురించి పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకోవడం మంచిది. నూతన వ్యాపారాలను ప్రారంభించడానికి గాను కావలసిన వనరులను సమకూర్చుకోగలుగుతారు. పారిశ్రామిక రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. మీకు మేలు కలిగించే ఉత్తర్వులను వారాంతంలో అందుకోగలుగుతారు. మంచి వారు ఎవరో! కాని వారు ఎవరో! అనుభవ పూర్వకంగా  తెలుసుకుంటారు.

**రెండవ వారం :** వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. కళలు,రాజకీయ, వైద్యరంగాలలోని వారికి అనుకూలం. గృహంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. కీలక నిర్ణయాలలో  స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. కుటుంబ పురోగతి బాగుంటుంది. గృహాలంకరణ, ఆడంబరాలకు గాను అధికంగా ధన వ్యయాన్ని చేస్తారు. సంతాన విద్య విషయంలో సరైన నిర్ణయం తీసుకోవడం వల్ల సత్ఫలితాలు సాధిస్తారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. విందు,వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.  ప్రయాణాలలో నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగులకు పదోన్నతులు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.  సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. మీ మాట, మంచితనం, నడవడిక వల్ల కార్యాలయం లోని అధికారుల మన్ననలను పొందుతారు. విదేశీయాన సంబంధిత విషయాలు నెమ్మదిగా సానుకూలపడతాయి. సమస్యలను పరిష్కరించుకోవడంలో మంచి నేర్పరిగా ఖ్యాతిని గడిస్తారు.

**నాలుగవ వారం :** ప్రయాణాలను చేస్తారు. సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తారు. అనవసర విషయాలలో ఎంతమాత్రం తలదూర్చరు. ఊహించని విధంగా ఓ సందర్భంలో మీ అంచనాలు తలక్రిందు లౌతాయి. వత్తిడి అధికంగా ఉంటుంది. ఊరటను పొందడానికి వినోద కార్యక్రమాలపైన దృష్టిని సారిస్తారు. నూతన వ్యాపారాలను ప్రారంభిస్తారు. కార్యాలయంలో సహోద్యోగులతో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నాయి. ఆదాయాన్ని మించిన ఖర్చులుంటాయి. నూతన వస్తు, వస్త్రాభరణాలను కొనుగోలు చేస్తారు. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
## తుల

**మొదటి వారం :** ఆరోగ్య పరిస్థితి చక్కబడుతుంది. అనుకున్న పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఆర్థిక లావాదేవీలలో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై కొంత ధనలాభం పొందుతారు. స్థిరాస్థి వృద్ధి చేసుకుంటారు. కొత్త విద్యల పట్ల ఆసక్తి చూపుతారు. బంధువులు, మిత్రుల నుండి మంచి వార్తలు వింటారు. భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప మార్పులు సంభవం. కార్యాలయంలో పనివత్తిడి అధికంగా ఉంటుంది. ఒక సమస్య తీరితే మరో సమస్య కొత్త కోణంలో తారసపడుతుంది. కుటుంబంలోని పెద్దలకు సంబంధించిన బాధ్యతలను కూడా ఇదేసమయంలో పరిష్కరించుకోవలసి రావడం కష్టతరంగా పరిణమిస్తుంది.

**రెండవ వారం :** ముఖ్యమైన వ్యవహారాలలో కాస్త మెలకువగా ఉండటం మంచిది. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా కుటుంబ సమస్యలు చికాకు కలిగిస్తాయి. బంధువులు, తండ్రి ఆదరణ లభిస్తుంది. వృత్తి, వ్యాపారాలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. ఆధ్యాత్మిక చింతన అధికమవుతుంది. సోదరుల నుండి మాట సహాయం అందుకుంటారు.ఎదుటి వారు మీరు చెప్పేది ఆసాంతం వినకపోవడం వలన నిరుత్సాహానికి లోనవుతారు. నిత్యం దశరథకృత శనిస్తోత్రం పఠించడం, నాగసింధూరం ధరించడం మంచిది. సమన్యాయంతో మీరు వ్యవహరించినప్పటికీ ఒక వర్గానికి చెందిన వ్యక్తిగా మీపై ముద్రప డుతుంది.

**మూడవ వారం :** అనుకోని ఖర్చులు ఎదురవుతాయి. అధికంగా ఋణాలు సైతం చేయవలసి వస్తుంది. బంధువులు, మిత్రులతో మాట పట్టింపులు ఏర్పడవచ్చు. స్థిరాస్థి వ్యవహారాలలో ఏర్పడిన చిక్కులు తొలగిపోయే అవకాశాలు ఉన్నాయి. కీలక వ్యవహారాలలో జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు. ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుని గతంలో వారు మీకు ఇచ్చిన వాగ్ధానాన్ని జ్ఞప్తిక తెస్తారు. ఆర్థిక పరిధులను మరింతి విస్తృత పరచుకోవడానికి గాను కృషి చేస్తారు. నామమాత్రపు ఫలితాలను సాధిస్తారు. మీలో రాజీ ధోరణి లోపిస్తుంది. మీ ఆలోచనలలో స్థిరత్వంలేని కారణంగా పనులు మందగమనంలో సాగుతాయి.

**నాలుగవ వారం :** వృత్తి ఉద్యోగాల పరంగా మరింతగా శ్రమిస్తారు. అధికారుల మన్ననలను పొందడానికి ఉవ్విళ్ళూరుతారు. భగవంతుని మీద భారం వేసి మీ శక్తికి మించి ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. కొత్త ఋణాలను చేస్తారు. పాత ఋణాలు తీరుస్తారు. సంతానం యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కీలకమైన నిర్ణయాలను అమలు పరుస్తారు. చాపకింద నీరులాగా మిత్రవర్గంలో ఉంటూ... మీ రహస్యాలను బయటకు చేరవేస్తున్న వారిని కట్టుదిట్టంగా పట్టుకుంటారు. ఆహార, ఆరోగ్య నియమాలను పాటించడం మంచిది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
# తుల

**మొదటి వారం :** తలచిన పనులు సకాలంలో పూర్తి చేయగలరు. ఆరోగ్యపరంగా స్వల్ప సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. పట్టుదల, ధైర్యంతో క్లిష్టమైన సమస్యలు కూడా పరిష్కరించుకుంటారు. మాట పట్టింపులతో దూరమైన సన్నిహితులు దగ్గరకు చేరుకుంటారు. గృహం కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. మిత్రులను కలుసుకొని విలాసవంతంగా గడుపుతారు. స్థిరాస్థి వివాదాలు మాత్రం తప్పక పోవచ్చు. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ఆధ్యాత్మిక చింతన అధికమవుతుంది.కారణం లేని చికాకులు చోటు చేసుకుంటాయి. నిత్యం కాలభైరవ రూపుని ధరించండి.

**రెండవ వారం :** క్లిష్టమైన సమస్యల నుండి బయటపడతారు. ముఖ్యమైన పనులలో పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే వుంటుంది. అవసరాలకు సరిపడా ధనాన్ని మాత్రం సమకూర్చుకోగలుగుతారు. వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. పరోపకార బుద్ధితో ఇతరులకు మీకు చేతనైన సహాయాన్ని అందిస్తారు. ఎవరినీ గుడ్డిగా నమ్మరు. అయితే ఏకపక్షనిర్ణయాలను తీసుకుంటారు. ముందస్తు ప్రణాళికలను రూపొందించుకున్న కారణంగా అనూహ్యంగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవడం కష్టతరంగా పరిణమిస్తుంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** నరదృష్టి అధికంగా ఉంటుంది. అసూయా ద్వేషాలు కలిగిన వారితోనే కలిసి పనులను చేయువలసి రావడం కష్టతరంగా పరిణమిస్తుంది. తల్లిదండ్రుల బంధువుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. తనఖావస్తువులను విడిపిస్తారు. స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలలో మార్పులను, చేర్పులను చేస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. మధ్యవర్తిత్వాలు, రాయబారాలు లాభిస్తాయి. విలువైన వస్తువుల భద్రతావిషయంలో జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. తమ సూచనలు, సలహాలను పాటించవలసినదిగా పెద్దలు మిమ్మల్ని విసిగిస్తారు.

**నాలుగవ వారం :** పట్టుదల, ధైర్యంతో ముందుకు సాగి కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుని వారి సహాయం అందుకుంటారు. భూమి వివాదాలు కొంత వరకు పరిష్కారం కాగలవు. గృహం లేదా స్థలాల కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. వృత్తి,వ్యాపారాలలో మంచి మార్పులు రాగలవు. వారం ప్రారంభంలో ధనవ్యయం. విదేశాలలోని మీవారిని ధన సహాయాన్ని కోరుతారు. ప్రయోజనాల పరిరక్షణకు గాను అనేక విధాలుగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు. చిన్న చిన్న విషయాలకు కూడా భావోద్వేగాన్ని కలిగి ఉంటారు.

# డిసెంబరు - 2014

# రాశిఫలాలు

## తుల

**మొదటి వారం :** గతంలో సమసిపోయాయి అనుకున్న సమస్యలు కొత్త కోణంలో తారసపడతాయి. వారం మొదటిలో అనుకూల ఫలితాలు ఉన్నప్పటికీ చెప్పుకోదగిన ప్రయోజనాలు సమకూరవు. ఆదాయ, వ్యయాలలో సమతుల్యతను సాధించడానికి గాను కొత్త ప్రణాళికలను రూపొందించుకుంటారు. విద్యార్థులు మరింత శ్రద్ధగా కృషిని సాగించవలసి ఉంటుంది. ఇంటర్వ్యూలు మొదలైన కీలకమైన వ్యవహారాలలో నిదానంగా, నింపాదిగా వ్యవహరించడం చెప్పదగినది. బాల్యమిత్రులను కలుసుకుంటారు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండి.

**రెండవ వారం :** కుటుంబ సమస్యలు, బంధువులతో తగాదాలు తప్పక పోవచ్చు. ఆర్థికంగా కొంత ఒడిదు దుకులు ఉంటాయి. ఋణాలు కూడా అధికంగా చేస్తారు. సోదరులు, మిత్రుల నుండి అందిన లేఖ ద్వారా ఆసక్తికరమైన సమాచారాన్ని  తెలుసుకుంటారు. అంతర్గత శత్రువులు పెరుగుతారు. ఆస్తి వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. ఆరోగ్య విషయంలో కాస్త మెలకువగా ఉండడం మంచిది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా ఉన్నా మధ్యమధ్యలో ఆటంకాలు ఎదురవుతాయి. స్వార్థ బుద్దితో కొంతమంది మీతో తాత్కలికంగా పరిచయాలు పెంచుకుంటారు. ఇటువంటి వారిని ఓ కంట కనిపెడతారేగానీ మందలించరు.

**మూడవ వారం :** శుభకార్య యత్నాలు నిదానంగా సాగుతాయి. ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ సాంకేతిక కారణాల వలన పనులు నత్తనడకన సాగుతాయి. స్త్రీలతో విభేదాలు ఏర్పడే సూచన లున్నాయి.  మీ వలనసహాయం పొందికూడా పొందలేదని వాదించే వారు ఎదురవుతారు. మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా స్వల్పమైన ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ అనుభవం నేర్పిన పాఠాలతో  వాటిని అధిగమించగలుగుతారు. ఒక సందర్భంలో అయోమయ పరిస్థితి నెలకొంటుంది. వైద్యున్ని మార్పు చేస్తారు. నిత్యం కనకధారా స్తోత్రం పఠించడం, ఇంద్రాణి రూపు ధరించడం చెప్పదగినది.

**నాలుగవ వారం :** ఈవారంలో చంద్రగ్రహణం ఏర్పడుతున్నది, గ్రహణ సంబంధిత జాగ్రత్తలను పాటించండి. ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతివ్యూహాలను అమలు చేయడానికి సంసిద్ధమవుతారు.  దూరప్రాంత ప్రయాణాలు అపరిష్కృతంగా ఉన్న దీర్ఘకాలిక సమస్యల తాలూకూ వ్యవహారాలు ముడిపడవు. ఆర్థిక విషయాలలో స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోకపోవడం మంచిది.  ఆరంభశూత్వం వలన ఒడుదుడుకులను ఎదుర్కొంటారు. ఊహాలోకాలలో కాలాన్ని గుడుపుతారు. ఓర్పు సహనాన్ని తక్కువగా కలిగి ఉంటారు. నిత్యం రుద్రకవచం పఠించడం, నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.